# ప్రధాన సరిహద్దు రేఖలు

**1. డ్యురాండ్ రేఖ:** ఇది భారత్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య సరిహద్దు రేఖ. 1893లో సర్ మోర్టిమర్ డ్యురాండ్ ఏర్పాటు చేశారు. ఈ రేఖను భారత్ గుర్తించినప్పటికి ఆఫ్ఘనిస్థాన్ గుర్తించలేదు.

**2. హిండెన్‌బర్గ్ రేఖ (మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత):** ఇది జర్మనీ, పోలెండ్‌ల మధ్య సరిహద్దు రేఖ. 1917లో మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో జర్మన్ సైన్యం ఈ రేఖ వరకు దూసుకు వచ్చారు.

**3. ఓడర్-నిస్సీ రేఖ (రెండో ప్రపంచ యుద్ధం తర్వాత):** ఓడర్, నిస్సీ నదుల వెంబడి జర్మనీ, పోలెండ్ దేశాలను విడదీసే సరిహద్దు రేఖ. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945, ఆగస్టులో జరిగిన పోలెండ్ కాన్ఫరెన్స్‌లో ఈ రేఖను నిర్ణయించారు.

**4. సీజ్‌ఫ్రైడ్ రేఖ:** ఫ్రాన్స్‌తో తన సరిహద్దులను సూచిస్తూ జర్మనీ నిర్మించిన రక్షణ నిర్మాణం. దీనిని ఫోర్టిఫైడ్ లైన్ అని కూడా అంటారు.

**5. మేగినాట్ రేఖ:** రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు జర్మనీ దాడుల నుంచి రక్షించుకోవడానికి ఫ్రాన్స్ తమ దేశాల సరిహద్దుల వెంబడి నిర్మించుకున్న 320 కిలోమీటర్ల పొడవైన సరిహద్దు రక్షణ నిర్మాణం.

**6. మెక్ మెహాన్ రేఖ:** భాతర, చైనా సరిహద్దులను నిర్ణయిస్తూ సర్ హెన్రీ మెక్ మెహాన్ గీచిన సరిహద్దు రేఖ. ఈ రేఖను చైనా గుర్తించలేదు. 1962లో ఈ రేఖను ఉల్లంఘించింది.

**7. రాడ్‌క్లిఫ్ రేఖ:** భారత్, పాకిస్థాన్‌ల సరిహద్దును నిర్ణయిస్తూ సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ రూపొందించిన రేఖ.

**8. 16వ పార్లల్ లైన్:** నమీబియా, అంగోలాల మధ్య సరిహద్దు రేఖ.

**9. 17వ పార్లల్ లైన్:** ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాంల మధ్య సరిహద్దు రేఖ. (ఈ రెండు దేశాల ఐక్యతకు ముందు)

**10. 24వ పార్లల్ లైన్:** భారతదేశంతో తమ సరిహద్దును గుర్తిస్తూ పాకిస్థాన్ ప్రకటించిన రేఖ. ఈ రేఖను భారతదేశం గుర్తించలేదు.

**11. 38వ పార్లల్‌లైన్:** ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య సరిహద్దు రేఖ.

**12. 49వ పార్లల్ లైన్:** యూఎస్ఏ, కెనడాల మధ్య సరిహద్దు రేఖ.

**13. మానర్హియమ్ రేఖ:** రష్యా, ఫిన్లాండ్ సరిహద్దు వెంబడి నిర్మించిన రక్షణ నిర్మాణ రేఖ. ఈ రేఖను జనరల్ మానర్హియమ్ రూపొందించారు.

## ప్రపంచంలోని కొన్ని నదులు-విభజిస్తున్న దేశాలు

1. రియోగ్రాండి నది : మెక్సికో, అమెరికాలను విభజిస్తుంది.
2. అమూర్ నది: చైనా, రష్యాలను విభజిస్తుంది.
3. జాంబేజీ నది: జాంబియా, జింబాబ్వేలను విభజిస్తుంది.
4. మెకాంగ్ నది: కాంబోడియా, థాయ్‌ల్యాండ్, మయన్మార్‌లను విభజిస్తుంది.
5. డాన్యూబ్ నది: రుమేనియా, బల్గేరియా, యుగోస్లేవియాలను విభజిస్తుంది.
6. ఆరెంజ్ నది: దక్షిణాఫ్రికా, నమీబియాలను విభజిస్తుంది.
7. అరల్ నది: యూరప్, ఆసియాలను విభజిస్తుంది.
8. లింపోపో నది: జింబాబ్వే, దక్షిణాఫ్రికాలను విభజిస్తుంది.
9. సాల్విన్ నది: మయన్మార్, థాయ్‌ల్యాండ్‌లను విభజిస్తుంది.

www.sakshieducation.com